కర్నూలు । నంద్యాల
వార్త
2 జూన్ 2025 సోమవారం పేజీలు 4


## భక్తుల రద్దితో కిక్కిరిసిన శ్రీశైలక్షేత్రం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్01, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిరి ్లంగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దితో కిక్కిరిసిపోయింది. క్యూలైన్లన్ని సందండితో రద్దిని తలపించాయి. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు భక్తులు బారుతు తీరారు. ఈక్రమంలోనే దర్శనం కోరకు గంటల తరబడి సమయం చోటు చేసుకుంది. ఈ నేపథ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం భక్తులకు అలస్యంగా సాగుతుంది. ఎక్కడ చూసి భక్తు లు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట ్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకున్నారు.

## పేదల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం

**: చట్టాన్ని ఉల్లంఘించి ప్రజల్ని దోచుకున్న ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదు**

**ఆత్మకూరు జూన్ 1 ప్రభాతవార్తః**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పాత పద్ధతిలోని అమలు చేసిన చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు ఆదివారం పట్టణంలోని కొత్తపేట సమీపంలోని రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు ముందుగా ఆత్మకూరు మండల డీలర్లు రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యేను గౌరవ ప్రదంగా పూల పుష్పమించి ఆహ్వానం పలికారు రేషన్ దుకాణాన్ని ప్రారంభించి వికలాంగులకు వృద్ధులకు ఇంటింటికి తిరిగి బియ్యం పంపిణీ చేశారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెప్పలేని స్థితిలో ఆ పార్టీ నేతలు ఉన్నారని తెలిపారు వెన్నుపోటు దినోత్సవం అంటూ వైసీపీ నేతలు సిగ్గులేకుండా వద్దకు రావడం ఎంతవరకు సబమని మీడియా ముందు ప్రశ్నించారు నమ్మి ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచింది మీరు కాదా అంటూ వైసిపి పార్టీ నేతలను ఘోరంగా ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారని విమర్శించారు చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను దోచుకున్న ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదని హెచ్చరించారు శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని ఎప్పుడు జైలుకు పంపుతారని తొందరపడుతున్నావ్ నీ పేరు రెడ్ బుక్ లో ఉంది నీకు జైలు తప్పక పంపిస్తామని మీడియా ముందు తెలిపారు మీరు ఎన్ని నాటకాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు రేషన్ డీలర్లు రెవెన్యూ శాఖ అధికారులు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు



# పోలీస్..లంచావతారం..!

- కర్నూలు ఫోర్త్ టౌన్ ఇన్స్ పెక్టర్ మధుసూదన్ గౌడ్ అరెస్ట్
- తాజా కేసుల్లో కాక పాత కేసులో లంచం డిమాండ్
- లంచం ఇవ్వకపోతే 20 ఏళ్లు జైలు శిక్ష వేయిస్తానని బెదిరింపు
- రూ.80,000 లంచంతో పట్టుబడ్డ హెడ్ కానిస్టేబుల్





తాజా కేసులలోనే కొందరు పోలీసులు లంచాలు అడుగుతారని తెలిసిందే ... అయితే ఇక్కడ ఓ పోలీస్ అధికారి దాదాపుగా క్లోజ్ అయిన పాత కేసును రీ ఓపన్ చేస్తానంటూ బెదిరించి లంచం తీసుకున్నాడు.. లంచం ఇవ్వకపోతే ఆ పాత కేసులో 20 ఏళ్లు శిక్ష వేయిస్తానంటూ బెదిరించాడు... బాధితుడు కాళ్లు మొక్కిన కనికరించని సదరు పోలీస్ ఇన్స్పెక్టర్ లంచం కావాలంటూ పట్టుపట్టాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించి... లంచం ఇవ్వడంతో పాటు అతనికి సహకరించిన హెడ్ కానిస్టేబుల్ ను ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టించాడు. ఇది పోలీస్ వ్యవస్థలో ప్రస్తుతం జరుగుతున్న పనితీరుకు ఒక ఉదాహరణ... శాంతి భద్రతల విషయంలో పోలీసులు కూటమి ప్రభుత్వం పరువు మంట కలుపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బ్లాక్ మెయిలర్లను పట్టుకోవాల్సిన పోలీసులే... బ్లాక్ మెయిలర్లుగా మారి.. పాత విషయాలను అడ్డుపెట్టుకొని లంచం ఇవ్వాలంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో గత సంవత్సరంలో దాదాపుగా క్లోజ్ అయిన ఒక కేసును రీ ఓపన్ చేస్తానంటూ బెదిరించి లంచం అడిగారు. ఆ వ్యవహారంలో ఏసీబీ అధికారులు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మధుసూదనగౌడ్, అతనికి సహకరించిన హెడ్ కానిస్టేబుల్ రవి లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు చెప్పిన వివరాలు... బాధితుని కథనం మేరకు... వివరాలు ఇలా ఉన్నాయి.

**కర్నూలు, ప్రభాతవార్త :**

కర్నూలు నగరంలోని షరీఫ్ నగర్ ప్రాంతానికి చెందిన బెస్త రఘు అతని సోదరుడు రవికుమార్ లు 2024 సంవత్స రంలో ఇతరులతో గొడవపడ్డారు. ఆ గొడవలో ఇరు వర్గాలకు గాయాలయ్యాయి. దీంతో అప్పటి ఫోర్త్ టౌన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య ఇరువురిపై కేసు కట్టారు. దీంతో ఆ కేసులో ఇద్దరు ఒక నిర్ణయానికి వచ్చారు. దీంతో కేసు దాదాపుగా ముగిసిపోయిందని అప్పటి ఇన్స్పెక్టర్ శంకరయ్య రఘుకు తెలిపాడు. ఆ మేరకు వారు కేసు వ్యవహారం తెగిపోయిందని ప్రశాంతంగా ఉన్నారు. అయితే తాజాగా నెల రోజుల క్రితం కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి రఘుకు ఫోన్ చేశారు. 2024 లో మీ పై ఉన్న కేసు ఇంకా పూర్తికాలేదు... ఆ కేసు విషయమై మాట్లాడాలని స్టేషన్ కు రమ్మన్నారు.


● వివరాలు 2లో


## నీట మునిగిన నువ్వుల పంట

**– రైతన్నల ఆందోళన**

**కొత్తపల్లె, జూన్ 1, ప్రభాతవార్తః**

కొత్తపల్లె మండల పరిధిలోని సంగమేశ్వరం పరిసర ప్రాంతాల్లో నీటి ముంపు భూములోల సాగుచేసిన నువ్వుల పంట నీట మునుగుతుండడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. శ్రీశైలం రిజర్వాయర్‌నిర్మాణంలో సర్వం కోల్పోయిన రైతులు వేసవి కాలంలో కృష్ణా జలాలుతగ్గిన వెంటనే నువ్వుల పంటను సాగుచేస్తు జీవనం సాగిస్తారు. అయితే ఈఏడాది ఆలస్యంగా కృష్ణానదిలో భూములు బయటప డడంతో ఆలస్యంగా ఏప్రిల్‌మాసంలోవిత్తనాలు వేశారు. ఈ ఏడాది ముందుగానే మే మాసంలోనే కృష్ణా జలాలు పెరుగుతుండడంతో నువ్వుల పంట నీటమునుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు రూ.15 వేలు నష్టం వస్తుందని రైతులు అవేదన చెందుతున్నారు.



## కూటమి నేతలకు.. కాసుల వర్షం..!?

- బదిలీ ప్రక్రియతో మంత్రులు, ఎంఎల్‌ఏలకు పండుగే
- కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రెండు అవకాశాలు
- ఏమవుతుందోనని అయోమయంలో అధికారులు

**నంద్యాల, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:**

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన విడుదల కానున్న బదిలీ జిఓ కూటమి మంత్రులు, ఎంఎల్‌ఏలకు కాసులవర్షం కురిపించనుంది. మామూలుగా అయితే ఏడాదికి ఒకసారే బదిలీలు ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఏడాదిలో రెండుసార్లు చాన్స్ రావడంతో కూటమినేతలు సంబరంగా ఉన్నారు. వెళ్లాల్సి న చోటికి చేరుకుంటామోలేదోనని అధికారుల్లో అయోమయం నెలకొంది. ప్రభుత్వం 5సంవత్స రాలు సర్వీసు పూర్తిచేసిన వారు, రెండేళ్లు పూర్తిచేసిన వారు వారు కోరుకున్న ప్రదేశంలో అవకాశాన్ని బట్టి బదిలీ అయ్యేందుకు అవకాశం కల్పించ నుంది. ఈ బదిలీలకు ప్రభుత్వం జూన్3 చివరితేదీగా ఆదేశించింది. దీంతో సోమవారం అర్ధ రాత్రి ఉత్తర్వులు రావచ్చుని అధికారులు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్నిశాఖల్లో అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. నియోజకవర్గాల్లో అనుకూలంగా ఉన్నవారికి పోస్టిం గులు ఇచ్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. గత ప్రభుత్వంలో లోపాలు తెలుగుదేశంపార్టీకి అనుకూలంగా మారాయి. టిడిపి, జనసేన, బిజెపి పొత్తులతో కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు చంద్రబాబుపై నమ్మకంతో ప్రజలు పట్టం కట్టారు. అధికారంలోనికి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులపై దృష్టిసారించడం, బడాకంపెనీల ఆగమనంతో అధికారులకు డిమాండు పెరిగింది. దీంతో అధికారులు కూటమినేతలతో పైరవీలు చేయించుకుని భారీగా ఇచ్చుకున్నప్పటికీ పోస్టింగ్ ఇచ్చిన ఎవరి పనులు కాకపోవడంతో నేతలు ఏమిటి పరిస్థితి అనే ఆలోచనకు వచ్చారు. అధికారం లోనికి వచ్చిన తర్వాత ఏడాదిలోపే ఎన్నడులేని విధంగా అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చారు. దీనిని ఆధారంగా చేసుకుని ప్రభుత్వం బదిలీలు చేయాలని నిర్ణయించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా కూటమి నేతలకు డిమాండు పెరిగింది. అధికారులు నాయకులతో ఉన్న సంబంధాలను అనుకూలంగా మలుచుకుని లాభపడ్డారు. ఏడాదిలో రెండు సార్లు బదిలీలు రావడం కూటమినేతలకు కలిసివచ్చిన అదృష్టంగా చెప్పవచ్చు. కొందరు మాత్రం నియోజకవర్గాల్లో కదలకుండ అతుక్కుపోయారు. రెవెన్యూ, పోలీసు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, మున్సిపాల్టీ, ఆర్‌టిఓ, సేల్‌ట్యాక్స్ తదితర కార్యాలయాల్లో పనిచేస్తున్న వారికి అధికంగా బదిలీలు ఉన్నట్లు సమాచారం. దీంతో తమ వంతు ప్రయత్నంగా అధికారులు నేతలు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు తెలుగుతమ్ముళ్లు లాభపడి నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నంద్యాల నియోజకవర్గం విషయానికొస్తే భారీగా బదిలీలు ఉంటాయనే సమాచారం రావడం తో అధికారుల్లో అయోమయం మొదలైంది. రెండురోజుల్లోగా ఉత్తర్వులు రావడం, ప్రధాన శాఖల అధికారుల బదిలీలు ఏమి టన్నది తేలనుండటంతో అధికా రులు ఎవరి అదృష్టాన్ని వారు పరీక్షించుకోనున్నారు.

## కాపు భవన నిర్మాణానికి కోటి రూపాయలు ఇస్తాను

**- రాయలసీమలో పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ అవకాశాలు : మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, జూన్ 1, ప్రభాతవార్తః**

కర్నూలు నగరంలో కాపు భవన నిర్మాణానికి తన తరుపున ఒక కోటి రూపాయలు అందజేస్తానని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. నగరంలోని సీ క్యాంపులో ఉన్న టీజీవి కళాక్షేత్రంలో కర్నూలు నగర తెలగ, కాపు, సేవా సంఘం అధ్వర్యంలో పదవతరగతి ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈకార్యక్రమానికి మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిధిగా హాజరయి విద్యార్థులకు నగదు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ విద్యార్థులుచదువుతో పాటు అన్నిరంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకు వచ్చేందుకు అహోరి ్నశలు కృషిచేస్తున్నట్లు చెప్పారు, లేపాక్షి నుండి కొప్పర్తి ఓర్వకల్లు వరకు పారిశ్రామిక కారిడాన్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఇక్కడ భారీ పరిశ్రమలు ఏర్పడతాయని తెలిపారు. ఇటీవల బీసీ భవన్ నిర్మాణానికి కోటి రూపాయల సహకారం అందిస్తానని ప్రటించానన్నారు. ఇదే విధంగా కాపు భవన్ నిర్మాణానికి సైతం కోటి రుపాయలు తన తరుపున అందిస్తానని తెలిపారు. ఇంకా అవసరమైతే ప్రభుత్వం తరుపున సహకరిస్తామన్నారు. తమ ప్రభుత్వం అన్ని ప్రాంతాలను అభివృచేసు ్తందన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచం లోనే ప్రఖ్యాతి గాంచిన నగరంగా అభివృద్ధి చేసేందుకు సిఎం చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నారన్నారు. హైకోర్టు తరహాలో కరూ ్నలులో ఏర్పాటు చేయబోయే హైకోర్టు బెంచ్ భవనం ఉంటుందన్నారు. తమ ఎన్డియే ప్రభుత్వం ఇలాగే కొనసాగితే అభివృద్ధికి అటంకం ఉండదన్నారు. ఈకార్యక్రమంలో కాపునాడు రాష్ట్రఅద్యక్షులు ఆర్జా రామకృష్ణా, పత్తి ఓబులయ్య, అనంతనాయుడు, ఆంజనేయులు, చంద్రశేఖర్, విజయ్ భాస ్కర్, రాష్ట్ర హాజ్ కమిటీ సభ్యులు మన్సు ర్ అలిఖాన్, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, కార్పొరేటర్ రమణమ్మ స్వామిరెడ్డి

## ప్రశాంతంగా కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షలు

: పరీక్షా కేంద్రాలను పరిశీలించిన.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
: పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత.
: మొత్తం 7,597 మంది అభ్యర్థులకు గాను 6,947 మంది అభ్యర్థులు హాజరు.






**కర్నూలు, జూన్ 01, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పోలీసు కానిస్టేబుల్ (సివిల్,ఎపిఎస్పీ) అభ్యర్థులకు కర్నూలు లో 16 పరీక్షా కేంద్రాలలో మెయిన్స్ పరీక్షలను నిర్వహించింది. ఈ సంధర్భంగా ఆదివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల , జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల , బృందావన ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల , కెవి సుబ్బారెడ్డి కళాశాల , ది అథీనా స్కూల్ , మాంటిస్సోరి ఇండస్ రెసిడెన్సియల్ స్కూల్ , శంకరాస్ డిగ్రీ కళాశాలలలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... కర్నూలులో మొత్తం 16 పరీక్షా కేంద్రాలలో 7,597 మంది అభ్యర్ధులకు గాను 6,947 మంది అభ్యర్డులు మెయిన్స్ పరీక్ష రాశారన్నారు. రాత పరీక్ష ప్రశాంత వాతవారణంలో కొనసాగిందన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, డిఎస్పీలు శ్రీనివాసాచారి, ఉపేంద్రబాబు, హేమలత, సిఐలు , ఎస్సైలు ఉన్నారు.




## రేషన్‌బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

**– డీలర్లవద్దే రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభం**

**– ప్రారంభించిన రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం, జూన్ 1, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని ఎవరైనా రేషన్ డీలర్లు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే సహించేదిలేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు డీలర్ల ఇంటివద్దే రేషన్‌బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా రాఘవేంద్రరెడ్డికి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇ ంటివద్దకే రేషన్ అంటూ సుమారు రూ.1600 కోట్లను దోపిడీ చేశార న్నారు. రేషన్ పంపిణీపై ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తామ న్నారు. నియోజకవర్గలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లు వృద్దులకు, వితంతువులకు వారి ఇళ్ళవద్దకే వెళ్ళి రేషన్ సరుకులు పంపిణీ చేయాలన్నారు. 1వ తారీఖునుండి 15వ తారీఖు వరకు రేషన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. ఉదయం, సాయంత్రం రెండుమార్లు తప్పనిసరిగా రేషన్ షాపులు ఓపన్‌చేసి పంపిణీ చేయాలన్నారు. లేనిపక్షంలో వారిషాపును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లక్ష్మణ్ణ, బిజెపి నాయకులు ష్ణువర్ధన్‌రెడ్డి టిడిపి నాయకులు దబ్బల రోగప్ప, రామాంజినేయులు, జిల్లా అధికారి ప్రతినిధి చావడి వెంకటేష్, సాగునీటి సంఘం అధ్యక్షులు చంద్ర, లక్ష్మయ్య, రంగన్న, లక్ష్మణ్ణ, లక్ష్మిరెడ్డి, వీరారెడ్డి, బీరప్ప, బీరలింగప్ప, తహశిల్దార్ సల్కానురం రవి, విఆర్ఓ ఆనందు తదితరులు పాల్గొన్నారు.



# గుండెల్లో గురువు.. మనసులో మాతృభూమి

**– 26 ఏళ్ల తరువాత ఆత్మీయ అనుబంధాల పునర్‌జీవం**
**– నందివర్గం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**

**బనగానపల్లె, జూన్ 1, ప్రభాతవార్తః** కాలం నిరంతరం ప్రవహించే నదిలాంటింది ఆది ఎన్నితీరాలను దాటినా కొన్ని బంధాలను మాత్రం అలలు కదపని ఆత్మీయతతో కాలానికి అతీతంగా నిలిచిపోతాయి. అలాంటి అపూపమైన అనుబంధమే నందివర్గం హైస్కూల్ 1994–1999బ్యాచ్ విద్యార్థుల పునర్‌కలయికతో మరోసారి రుజువు అయింది. ఇరవైఆరుసంవత్సరాల సుదీర్గ విరమం తరుతవా ఆదివానం బనగానపల్లె మండలం నందివర్గం జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలల నందు జరిగి ఈ అద్భుతఘటం కేవలం స్నేహితుల కలయికకు మించి ఒక బావోద్వేగపర్వంగా కర్తవ్యబోధగా నిలిచింది. ఆది కేవలం ఒక రివ్యూనియన్ కాదు, గురుశిష్యుల పవిత్రబంధానికి మాతృభూమి పట్ల కృతజ్ఞతకు నిదర్శనం. కార్మోన్యవాధికారాస్తే స్ఫూర్తితో గురువుల పాదాల వద్ద జ్ఞానదీపం. ఒకప్పుడుచేతిలో కలం పట్టి భవిష్యత్తుపై రంగుల కలలు కన్న ఆ చిన్నారులు నేడు జీవితప్రయాణంలో ఎంతోదూరం వెళ్లిన వారై మళ్లి ఒకేచోట చేరినచూచిన వారందరిని భావోద్వేగానికి గురిచేసింది. భగవద్గీత బోధించిన కార్మోనేవాదికారాసే మాపలేసు కదాచణ అనే స్ఫూర్తిని ఈకలయిక ప్రతిభింబించింది. తమ పాఠశాల గురువులు అందించిన విద్యాదానం అనే కర్మకు పలాపేక్షలేకుండా తిరిగి ఏదోఒకటి చేయాలనే సంకల్పంతో ఈపూర్వ విద్యార్థులు ముందుకు కదిలారు. కేవలం మధురజ్ఞాపకాలను నెమరువేసుకోవడమే కాకుండా విద్యాబుద్దులు నేర్చుకున్న ఆ సరస్వతి ఆలయానికి తమవంతు సహాయం చేయాలనే బాధ్యతను శిరసావహించారు. ఈమధు కలయికకు మరింత వన్నెతెచ్చిన విషయం



పూర్వ ఉపాధ్యాయలైన పక్కీర్‌రెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి, కుమార్ బాబు, ఓబల్‌రెడ్డి, కృష్ణమూర్తి, రాజు, రామిరెడ్డి, రేణుకాదేవి, తదితర 10 మంది బోధనమూర్తులు హాజరుకావడం జరిగింది. ఆచార్యదేవోభవ అనేసూక్తిని నిజం చేస్తు విద్యార్థులు వారికి శాలువలు కప్పి ప్రత్యేక బహుమతులు అందించి తమ అబిమానాన్ని అపారమైన ఆతీ మ్రయతను తెలియజేశారు. గురువుల పాదాలకు వందనంచేస్తు వారి ఆశీర్వాదాలు పొందడం ఆ వేదికపై మహోవీయ క్షణాన్ని అవిష్కరించింది. గురువులు తమ శిష్యులను చూచి పులకించిపోయారు. తరగతి గదుల్లో వారితో గడిపిన ప్రతిక్షణాన్ని నేర్పిన అక్షరాన్ని గుర్తుచేసుకుంటే వారి కళ్ళల్లో ఆనందబాష్పాలు నింపాయి. ఇది కేవలం స్మృతిపథంలో విహరించడం కాదు. గురువులునేర్పిన విలువలు క్రమశిక్షణ నేటికి తమ జీవితాల్లో ఎలా తోడ్పతున్నాయో గుర్తుచేసుకోవడం వారికి హృదయపూర్వ కృతజ్ఞతలు తెలిపారు.

జ్ఞాపకాల తీరంలో ఆత్మీయ ప్రయాణంః తరాల మధ్య అనుబంధం సుమారు 70 మంది విద్యార్థులు తమ కుటుంబాలతో కలిసి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. 26 సంవత్సరాల కిందటి చిలిపి అల్లర్లు పంచుకున్న టిఫిన్లు, పరీక్షల భయాలు స్నేహాపు చేదు, తీపీజ్ఞాపకాలు ఇవన్ని వారి కళ్ళముందు కదిలాడాయి. గాండ్ల మదు, నారాయణ, శివరామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రఫీ, సుబ్బలక్ష్మి, సుజాత, సునీత, మగ్బూల్, బ్రహ్మయ్య, నాగరాజు, రవికుమార్, అబ్దుల్, కుమార్‌స్వామి వంటి వారు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వారి మధ్య జ్ఞాపకాలు పంచుకోవడం, చిలిపి మదురస్మృతులను పంచుకోవడం విన్నవారందరికి చిరునవ్వులు పూయించింది. కుటుంబాలతో కలిసి వచ్చిన ఈ కలయిక తరాల మధ్యఅనుబంధాన్ని విలువలను పంచుకోవడానికి ఒక అద్భుతమైన వేదికగా నిలిచింది. ఇది కేవలం పాత స్నేహితుల కలయిక కాదు ఒక విస్తృ కుటుంబం తిరిగి కలుసుకోవడం లాంటింది. తమ బాల్యానికి ఆశ్రయం ఇచ్చిన ఆ పాఠశాల రుణం తీర్చుకునే దిశగా అడుగులు వేశారు. పాఠశాల వంట గది, భోజశాల పునరుద్దరణ కోసం రూ.1.70 లక్షల రూపాయల ఆర్థికసాయం అందించారు. కేవలం ఆర్థికసాయం కాదు ఆది ఒక భావోద్వేగం తాము పొందిన జ్ఞాపకానికి తిరిగి ఇచ్చే బాధ్యత తమ తదుపరి తరాలకు మెరుగైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పం. ఇది భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చే గొప్పపని మాతృభూమి పట్ల మాతృసంస్థ పట్ల వారికి ఉన్న అంచలంచలమైన ప్రేమకు నిదర్శనం. ప్రతి హృదయం గనిభవించిన అనుబంధనాన్ని మరోసారి గుర్తుచేసుకొని భవిష్యత్తుకు మార్గదర్శనం చేసింది. ఇది కేవలం పాఠశాల పూర్వవిద్యార్థుల కలయిక మాత్రమే కాదు విద్య విలువ, గురుభక్తి సామాజిక బాధ్యతలకు నిదర్శనం. ఈస్ఫూర్తి ఇతర పాఠశాలల పూర్వ విద్యార్థులకు కూడ మార్గదర్శకం అవుతుందని మరిన్ని ఇలాంటి ఆత్మయ కలయికలకు బాటలు వేస్తుందని

## పోలీస్..లంచావతారం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** స్టేషన్ కు వెళ్లిన రఘు అతని సోదరుడు రవి లను ఇన్స్పెక్టర్ మధుసూదన గౌడ్ బెదిరించారు. ఆ కేసు ఇంకా క్లోజ్ కాలేదు.. నేను అనుకుంటే ఆ కేసులో మీకు 20 ఏళ్ల శిక్ష వేస్తానని బెదిరించారు. అలా జరగకూడదు అంటే లక్ష రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బెస్త రవి తెలిపారు. అయితే మొదట్లో రూ.10,000 లంచం గా ఇచ్చి తర్వాత చూస్తామంటూ బయటకు వచ్చారు. అయితే ఒప్పుకున్న మొత్తం కట్టాల్సిందేనట్టు పోలీసులు బాధితులను వేధించసాగారు. దీంతో వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. అనంతరం సాక్ష్యాల కోసం లంచం మొత్తం పై ఫోర్త్ టౌన్ పోలీసులతో బేరసారాలు జరిపించారు. ఆ దేవసారాలలో పోలీసులు దయ తలచి పదివేలు తగ్గించారు. దీంతో 80 వేల రూపాయలు లంచంగా ఇవ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ మేరకు ఆదివారం లంచం ఇస్తానని బాధితుడు పోలీసులకు చెప్పారు. ఆ విషయాలను ఏసీబీ అధికారులు సాక్ష్యాలుగా రికార్డు చేసుకున్నారు. అదే క్రమంలో ఏసీబీ అధికారులు నిఘా పెట్టి వాదుతులతో పాటు లంచం ఇచ్చేందుకు రంగంలోకి దిగారు. ఆ మేరకు హెడ్ కానిస్టేబుల్ రవి లంచం సొమ్ము తీసుకునేందుకు స్థానికంగా ఉన్న హోటల్కు రమ్మన్నాడు. అక్కడకు రాగానే బాధితుని నుంచి లంచం మొత్తం రూ. 80000 తీసుకున్నాడు. అప్పటికే కాపుగాసి ఉన్న ఏసీబీ అధికారులు అతనిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, అతని చేతులకు కెమికల్ టెస్ట్ చేసి, నగదు సీజ్ చేశారు. ఆ మేరకు ఆ కేసులో ఏ1 ముద్దాయిగా ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ ను, ఏ 2 ముద్దాయిగా హెడ్ కానిస్టేబుల్ రవి ను చేర్చి లంచం తీసుకున్నట్లు కేసు నమోదు చేశారు. ఆ మేరకు వారిని అరెస్టు చేశారు. ఒక పోలీస్ ఇన్స్పెక్టర్ ఏసీబీ కేసులో ట్రాప్ కావడం సంచలనంగా మారింది. పోలీస్ డిపార్ట్మెంట్లో ఒక్కసారిగా ఉలికిపాటు వచ్చింది. కాగా ఈ మధ్యకాలంలో చాలా పోలీస్ స్టేషన్లలో లంచాలు తీసుకోవడం, సివిల్ పంచాయతీలు చేయడం బాగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో ఏసీబీ కేసు నమోదు కావడంతో పోలీస్ డిపార్ట్మెంట్ లోనే గాక... పోలీసుల బాధితులలో కూడా కదలిక వచ్చింది. ఏది ఏమైనా ఇలాంటి ఏసీబీ రైడ్ లు తరచుగా జరగాలని సోషల్ మీడియా వేదికగా పలువురు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసంతృప్తి మొదలైందని... అందుకు ప్రధాన కారణం పోలీస్ శాఖ పని తీరని కొందరు రాజకీయ నాయకులు బహాటంగా విమర్శిస్తున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో చట్టాన్ని పక్కనపెట్టి సొంతంగా సెటిల్మెంట్లు చేస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. దీంతో ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైందని కొందరు నాయకులు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల పట్ల ప్రభుత్వం సీరియస్ గా స్పందించాలని వారు కోరుతున్నారు.

## నూతన రేషన్ విధానం ప్రారంభించిన టిడిపి నాయకులు



**వెలుగోడు, జూన్ 1, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం అమలుచేస్తున్న డిఎండ్డి వాహనాల ద్వారా రేషన్‌సరుకు ఇంటింటా పంపిణి కార్యక్రమానికి స్వస్థిపలికి ప్రతిష్టాత్మకంగా నూతన రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టి రేషన్ షాపుల వద్దనే లబ్దిదారులకు నిత్యావసర వస్తువుల పంపిణి కార్యక్రమం మొదలు పెట్టింది. ఆదివారం శ్రీశైల నియోజకవర్గ ఎమెమ్మల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు పట్టణంలోని అన్ని రేషన్ షాపుల్లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, అన్నారపు శేషిరెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్‌రసూల్, ప్రధాన కార్యదర్శి వీరభద్రుడు సీనియర్ నాయకులుఅమీర్ అంజా, మండ్ల శంకర్‌రెడ్డి లబ్దిదారులకు బయోమెట్రిక్ ద్వారా బియ్యాన్ని పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అందాల్సిన బియ్యాన్ని విదేశాలకు తరలించి వేల కోట్ల రూపాయల అవినీతికి గత ప్రభుత్వం పాల్పడిందన్నారు.గత ప్రభుత్వం ప్రతినెల బియ్యం వాహనాలు తమ ఇంటి వద్దకు వస్తాయని లబ్దిదారులు పనులు మానుకొని ఎదురుచూసినా సకాలంలో రాకపోగా వారు పనులకు వెళ్లలేక అనేక కష్టాలు ఎదుర్కొరన్నారు. ఈ నూతన పద్దతి ద్వారా ఏవరి డీలర్ షాపు వారి వద్దకు వెళ్లి 1 తేది నుండి 15వ తేది వరకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 నుండి 8 గంటల వరకు డీలర్లు అందుబాటులో ఉండి లబ్దిదారులకు పంపిణి చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈకార్యక్రమంలో విఆర్వో చక్రిధర్, ఉశేన్‌సాబు, సయ్యద్, బాషా, అజ్మాతుల్లా, వజిర్ మిద్దె రహిమాన్, ఇంతియాజ్ అహమ్మద్, జనసేన నాయకులు శాలుబాషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ద్వారా జిల్లాలో మరిన్ని సేవా కార్యక్రమాలు

**నంద్యాల, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి**



ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతామని ఆసంస్థ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్‌ఖదీర్ నిజామి తెలిపారు. ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాలలోని ఆత్మకూరుబస్టాండు వద్ద క్యాంపస్ స్కూల్ నందు 150మంది ఉచితవడుగల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్‌ఖదీర్‌నిజామి మట్లాడుతూ నంద్యాల లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వడుగులు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిఎస్.గౌస్, ఎన్‌ఎండి.ఫయాజ్‌లు మాట్లాడుతూ భవిష్యత్‌లోను ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఉసామ్మన్‌బాష మాట్లాడుతూ విద్యార్థులు, పిల్లల సౌకర్యార్థం వేసవిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏటా ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో వడుగుల కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మౌలానా అబ్దుల్‌ఖదీర్ షోయబ్ నిజాంతో పాటు జిల్లా కార్యదర్శి డా.ఎన్‌ఎండి.ఫయాజ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా.హుసేన్‌బాష, డా.అబూబకర్‌సిద్దిఖీ, జిఎంవసీం, ముషారఫ్, ముషాహిద్, అక్రమ్, అసీఫ్, మాబాష, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీచేసిన ఎస్ఐ



**వెలుగోడు, జూన్ 1, ప్రభాతవార్తః** వెలుగోడు పట్టణంలో మదినా సెంటర్ నందు ఆదివారం ఎస్ఐ సురేష్ వాహనాలు తనిఖీచేశారు. ఈసందర్భంగా వాహనాలకుసంబంధించిన ఆర్సీ, ఇన్స్రెన్స్, డ్రైవింగ్ లైసెన్స్‌లు పరిశీలించి సరైన పత్రాలులేని వారి వాహనాలపై జరిమానాలు విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు కలిగిన ప్రతిఒక్కరు దానికి సంబంధించిన పత్రాలను వెంటబెట్టుకొని ప్రయాణం చేయాలన్నారు వాహనాలు నడిపేవారు. నిర్ధిష్టవేగంలో నడిపి గమ్యాన్ని సురక్షితంగా చేరాలన్నారు.

## పి ఆర్ టి యు అధ్వర్యంలో మెగా డీఎస్సీ మోడల్ టెస్ట్

**ఆత్మకూరు జూన్ 1 ప్రభాతవార్త** : ఆదివారం పట్టణం,లోని పద్మావతి హై స్కూల్ లో పి ఆర్ టి యు అధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెగా డిస్సీ కి సన్నాహకంగా ఉచితంగా మోడల్ టెస్ట్ నిర్వహించారు ఈ డీఎస్సీ మోడల్ టెస్ట్ నిర్వహణను పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, మోడల్ టెస్ట్ నిర్వహణ బాధ్యతను వై వెంకటేశ్వర్లు నిర్వహించారు.., డిస్సీ కోసం సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు మోడల్ టెస్ట్ పరీక్ష అనంతరము ఫలితాలు వెల్లడించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష మాట్లాడుతూ పి ఆర్ టి యు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రయత్నం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు, కాబోయే ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పనిచేయాలని, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రయోజనాల కోసం శక్తి వంచన లేకుండా పనిచేసి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తికి, ప్రభుత్వ పాఠశాలలకు జీవం పోసి, నవ సమాజ నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. అన్ని వృతులకంటే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అంకితభావం కనబరచాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో ఒత్తిడి అధిగమించి విజేతలు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి, స్నేహా స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆశా బి, నూర్ బాష సహాయ సహకారాలు అందించిన పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు పి నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్ దామరేకుల రవి ఆత్మకూరు మండల అధ్యక్షుడు సి ప్రదీప్ కుమార్, వెలుగోడు మండల అధ్యక్షుడు సయ్యద్ మొయినుద్దీన్, నాయకులు సాంబ శివుడు, ముర్తుజా , షఫీఉల్లా, అరిఫ్, మోమిన్ వలి తదితరులు పాల్గొన్నారు

## పాతపద్దతిలో రేషన్ పంపిణీకి శ్రీకారం



**కోడుమూరు,జూన్ 1, ప్రభాతవార్త ః** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చౌక డిపోదుఖాణాలల్లో పాతపద్దతిలోనే కూటమి ప్రభుత్వం రేషన్ పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఆదివారం కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో రెవెన్యూ అధికారులతో టీడీపీ శ్రేణులు కలిసి ప్రజలకు రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలో పలు చోట్ల ఉన్న డీలర్ల ఇళ్ల దగ్గర టీడీపీ శ్రేణులు ప్రజలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను అందించారు. ఈ పద్దతినే కొనసాగించాలని ఆయా గ్రామాల ప్రజలంతా కూటమి ప్రభుత్వంకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు గోపాల్‌నాయుడు,బోయ క్రిష్ణ,బలరామ్,విఆర్వోలు ఎల్లప్ప,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణి చేసిన ప్రజాప్రతినిధులు



**పాములపాడు రూరల్, జూన్ 1, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ రేషన్ షాపుల ద్వారానే సరుకుల పంపిణి కార్యక్రమం ఈనెల 1న నుండి పునర్‌ప్రారంభించంది. ఈకార్యక్రమాన్ని మండలంలోని వివిధ గ్రామాల్లో రేషన్‌షాపుల వద్ద పండుగవాతావరణంలో ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, గ్రామ నాయకులు రేషన్ సరుకులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా సర్పంచులు, నాయకులు మాట్లాడుతూ డీలర్ల షాపుల ద్వారా సరుకులుపంపణిచేయడం వల్ల ప్రజలు తమకు పనులు లేని సమయంలో సరుకులు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వృద్దులకు వికలాంగులకు ఇంటివద్దే సరుకులు పంపిణి చేయడం జరగుతుందని ప్రతినెల 15 వరకు సరుకులపంపిణి జరుగుతుందని ప్రజలు తమ వెసులుబాటును బట్టి సరుకులు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈకార్య క్రమాన్ని తహశీల్దార్ సుభద్రమ్మ, డిప్యూటి తహశీల్దార్ పటాన్ బాబు, సరుకుల పంపిణి కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సావిత్రమ్మ, మాణిక్యమ్మ, వర ప్రసాద్, నందమ్మబాయి, రామస్వామి, బాలమల్లేశ్వర్‌రెడ్డి, కోట్ల చంద్రారెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రావు, రామచౌదరి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## కూచిపూడి, చదరంగంలో శిక్షణ సద్వినియోగం చేసుకున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు

**– విజయవంతంగా ముగిసిన వేసవి శిక్షణాశిబిరం**

**నంద్యాల, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి**



నంద్యాలలో శ్రీసాయి నాట్యాంజలి కూచిపూటి కళాక్షేత్రం వారు నిర్వహించిన వేసవిశిక్షణా శిబిరానికి పిల్లలను పంపి శిక్షణను సద్వినియోగం చేసుకున్న తల్లిదండ్రులకు సంస్థ వ్యవస్థాపకులు, నాట్యగురువు, చెస్‌కోచ్ డా.పల్లెంశెట్టిసురేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు. వేసవి శిక్షణాశిబిరం ఆదివారం విజయవంతంగా ముగిసింది. నెలరోజులుగా సాంస్కృతిక మంత్రిత్వశాఖ సహకారంతో కూచిపూడి, చదరంగంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కూచిపూడిలోని మొదటి అడుగులు, శ్లోకాలు, హస్తబేధాలు వంటి వాటిలో శిక్షణ ఇచ్చారు. చదరంగంలో ఓపెనింగ్ గేమ్, మిడిల్‌గేమ్, ఎండింగ్ గేమ్‌వంటి అంశాలు నేర్పించారు. ఆదివారం నంద్యాల ఎస్‌బిఐ కాలనీలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. గురువులకు తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి భవిష్యత్తులోను ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## పేదలకు రేషన్‌బియ్యం సక్రమంగా పంపిణీ చేయండి

**చాగలమర్రి, జూన్ 1, ప్రభాతవార్త**

పేదలకు రేషన్‌బియ్యం సక్రమంగా విమర్శలకు తావులేకుండ అందించాలని టిడిపి రాష్ట్రమైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌బాష రేషన్‌డీలర్లకు సూచించారు. చాగలమర్రి పట్టణంలోని పాతబస్టాండు సమీపంలో గల డీలర్ భాస్కర్‌కు చెందిన 9వ దుకణాలలో రేషన్ పంపిణీని ఆయన ప్రారంభించి ప్రజలకు సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎండియు వ్యవస్థను తీసుకువచ్చి ప్రభుత్వానికి ఎంతో నష్టం కలిగించిందన్నారు. ఎండియు వాహనాలు ఇంటింటికి పోకుండ వీధిలో ఒక చోట రేషన్ ఇచ్చారన్నారు. వాహనం ఎప్పుడొస్తుందో తెలియక కార్డుదారులు ఇబ్బంది పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ప్రజలు తమకు వీలైన సమయంలో ఏస్టోరు వద్ద అయినా 1వతేదీ నుంచి 15వతేదీవరకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటలవరకు, సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటలవరకు సరుకులు సులువుగా సరైన తూకంలో తీసుకోవచ్చునన్నారు. అదేవిధంగా 65సంవత్సరాలు పైబడిన వృద్దులకు, వికలాంగులకు ఎటువంటి ఆటంకం లేకుండ ఇంటివద్దనే సరుకులు పంపిణీ చేస్తారన్నారు. అనంతరం చాగలమర్రి పట్టణంలోని డీలర్లు అన్సర్‌బాషను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమిహుసేన్‌వలి, కొలిమిషరీఫ్, అలంసాగారిహనీఫ్, గుత్తినరసింహులు, వేణుగోపాల్‌రెడ్డి, సుబ్బారావు, భాస్కరరెడ్డి రఫీయుద్దీన , రమేష్, కసినేని ఓబులేసు, మాబులాల్, గంగులభాస్కర్, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణం లో రేషన్ దుకాణాలు..

**నందవరం జూన్ 1 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం రేషన్ సర్వీస్ వాహనాలను తొలగించి రేషన్ దుకాణాలను ప్రజలకు నిర్ణీత కాలంలో అందే విధంగా రేషన్ అందించాలని, రేషన్ దుకాణం లో పండుగ వాతావరణం లో గ్రామాల్లో జరుపుకోవాలని ఆదేశించిన ఆశయాలు మండలంలో మొట్టమొదటిగా ముగతి గ్రామంలోషాప్ నెంబర్ 1304028 రేషన్ సరుకులను మండల తహసిల్దార్ కే శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈరన్న గౌడ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక నుంచి పదిహేను రోజులు రేషన్ దుకాణ షాపులు అందుబాటులో ఉంటాయని లబ్ధిదారులు రెండు పూటలా సరుకులు తీసుకోవచ్చు అని తెలిపారు.ఉదయం 8 గంటల నుండి మధ్యాహం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుండి రాత్రి 8 వరకు రేషన్ పంపిన చేస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు,65 సంవత్సరాలు నిండిన లబ్ధిదారులకు ఇంటి దగ్గరే రేషన్ సరుకులు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముగతి గ్రామ విఆర్ఓ చక్రవర్తి గౌడ్,మాజీ గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్,మాజీ సర్పంచ్ బాలరాజు,ధర్మారెడ్డి,డీలర్ రాజశేఖర్ గౌడ్,సూరేష్,బోడు శీను,కృష్ణ, చిన్న రంగన్న,యూత్ నాయకుడు నవీన్,విద్యార్థి సంఘం నాయకులు అర్జున్,ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విడతలవారీగా అన్ని హామీలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం .

**: రేషన్ షాపులో నిత్యవసర సరుకులు.**
**: వికలాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు**

**కర్నూలు అర్బన్ జూన్ 1 ప్రభాతవార్త :**



ప్రజల వద్దకు పాలనలో భాగంగా రేషన్ దుకాణాల్లో నిత్యావసర సరుకులు అందించే ప్రక్రియను కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని టిడిపి క్లస్టర్ 6 ఇంచార్జ్ వై రామేశ్వర్ రెడ్డి అన్నారు. కర్నూల్ నగరంలోని 38, 39, 40 వార్డుల పరిధిలో రేషన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. పేదలు, సామాన్య ప్రజలు నిత్యవసరాల సరుకులు తీసుకొని ఆనందం వ్యక్తం చేస్తున్నారని, గత ప్రభుత్వంలో నరకయాతన అనుభవించారని తెలిపారు. జూన్ 1 నుండి 15వ తేదీ వరకు నిత్యావసర సరుకులు దుకాణాల్లో అందిస్తారని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రత్యేకించి వికలాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దకే వెళ్లి నిత్యవసరాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా విడతలవారీగా అన్ని హామీలను నెరవేర్చి ప్రజల సుఖ సంతోషాలను కూటమి ప్రభుత్వం తోనే జరుగుతుందని తెలిపారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి తీసుకురాబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, ఈశ్వరరావు, ఎం . సుంకులమ్మ , జలాల్, మాధవ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

**– ఎంపీఈఓ వినయ్‌కుమార్**



**దేవనకొండ, జూన్01, ప్రభాతవార్త;** మండలంలోని గుండ్లకొండ రెవెన్యూకు సంబంధించి రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపీఈఓ వినయ్‌కుమార్ తెలిపారు. 30 కేజీల ప్యాకెట్ ధర రూ.1686.6గా ఉందన్నారు. ఒక పాసు పుస్తకానికి మూడు బ్యాగులు ఇస్తామన్నారు. కావాల్సిన రైతులు పాసు పుస్తకం జిరాక్స్, సెల్ నంబర్ అందించి, డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు స్థానిక రైతుసేవా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.

## నైపుణ్య అధారిత విద్యకోసమే తమ కలయిక

**–రాహుల్, రాకేష్ జైన్, పురుశోత్తమ్‌రెడ్డి**



**ఆళ్లగడ్డ, జూన్ 1, ప్రభాతవార్తః** ప్రభుత్వం కోరుకున్నది నైపుణ్య అధారిత విద్య అని అలాంటి విద్యను విద్యార్థుల చక్కటి కేరియర్ ఫలితాల కోసమే భాగస్వామ్య అంతిమ లక్ష్యమని నెక్ట్ వేవ్ ఎన్ఐఏటి కో ఫౌండర్ సీఈవో రాహుల్ అత్తులూరి అన్నారు. అనంతరం అంజికియ డివై పాటిల్ వైస్ ఛాన్సులర్ డాక్టర్ రాకేష్‌కుమార్ జైన్ మాట్లాడుతూ ప్రపంచస్థాయి నిపుణులు తయారుకావాలంటే డిగ్రీతో పాటు స్కిల్స్ యాటిట్యూడ్ ఎంతో అవసరమన్నారు. ఎన్ఐఏటితో సహకారంతో తమ విద్యార్థులు గ్లోబల్ స్టాండర్స్‌కు అనుగుణంగా శిక్షణ పొందుతారన్నారు. అనంతరం చైతన్య డిమ్డ్ యూనివర్సిటి చాన్సులర్ సిహెచ్‌వి పురుశోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో చక్కటి కెరియర్‌కు డిగ్రీతోపాటు నైపుణ్యాభివృద్ది ఎంతో అవసరమన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 3 వేలకు పైగా టేక్ కంపెనీల్లో అవకాశం విద్యార్థులకు కనెక్ట్ చేస్తుందన్నారు భారతీయ విద్య పరిస్థితులకు తగ్గట్టుగా హై స్పీడ్ వైఫై టెక్కుల్స్‌ను సపోర్టుచేస్తే స్మార్ట్ ఏవి సిస్టం సౌండ్ ప్రూఫ్ గదులు కంపర్టబుల్ అండ్ ఎర్గోసిటింగ్ టీమ్ వర్కు తగిన కోలాబిరేటివ్ ఎన్ఐఏటి యూజిసి ఏఐసిటిఈ ఈమార్పు కోసం కీలకమైన సంస్కరణలు తీసుకోస్తున్నాయన్నారు. వాటికనుగుణంగా పక్కాగా పనిచేసే మోడల్ నిర్మించామని తెలిపారు. ఇది వర్సిటిలో విద్యార్థుల భవిష్యత్తులో నిజంగా మార్పు తీసుకువస్తుందని వారు తెలిపారు.

## గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి



**మంత్రాలయం,జూన్ 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో గుండెపోటుతో ఓ టిడిపి కార్యకర్త మృతిచెందాడు.వివరాల మేరకు గ్రామానికి చెందిన బన్న లక్ష్మప్ప(40) అనే టిడిపి కార్యకర్త ప్రతిరోజు కర్ణాటకలోని రాయచూరు పట్టణంలో కూలీ పనులకు వెళుతూ తన కుటుంబాన్ని పోషించేవాడు,ఇందులో భాగంగానే ఆదివారం యధావిధిగా రాయచూరులో కూలిపనులకు వెళ్ళాడు.అక్కడ పనిచేస్తున్న సమయంలోనే అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు.వెంటనే లక్ష్మప్పను వైద్యం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతిచెందిన వ్యక్తికి భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు.కుటుంబ పెద్దదిక్కు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు రోదించారు.మృతిచెందిన టిడిపి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చౌకదుకాణాన్ని ప్రారంభించిన తహసీల్దార్

**– కార్డుదారులకు సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు**




**దేవనకొండ, జూన్01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలోని చౌక దుకాణాన్ని ఆదివారం తహసీల్దార్ ప్రసాద్‌రాజు ప్రారంభించారు. మండలంలోని 42 దుకాణాల్లో కార్డుదారులకు నిత్య సరుకులు పంపిణీ చేశామన్నారు. ఈనెల 15వ తేదీ వరకు చౌకదుకాణాల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్డుదారులకు సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్డుదారుల నుంచి ఫిర్యాదులు అందితే డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయభాస్కర్, వీఆర్వో ఆనంద్, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, టీడీపీ నాయకులు ఉచ్చీరప్ప, మల్లికార్జునగౌడ్, దేవనకొండ సర్పంచ్ భర్త బండ్లయ్య, జనసేన నాయకులు చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరాం ప్రీమియర్ లీగ్ విజేతలు బహుమతి ప్రదానం చేసిన మిద్దెరఘురాం

**నంద్యాల, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి :** శాంతిరాం ప్రీమియర్ లీగ్‌లో గెలుపొందిన ఆర్‌ఎస్ లెవెల్స్‌కు మొదటిబహుమతి రూ.60వేల నగదు ట్రోఫీని మిద్దెరఘురాం విజేతలకు ఆదివారం అందజేశారు. హోరాహోరీగా సాగిన శాంతిరాం ప్రీమియర్ లీగ్ టెన్నిస్ బాల్ టోర్నీలో విజేతలుగా ఆర్‌ఎస్ లెవెన్స్ నిలిచారు. రఘురాం క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గతనెల రోజుల నుంచి ఎస్‌పిజి క్రీడామైదానంలో సుమారు 70టీంలు పాల్గొని క్రికెట్‌లో వారిప్రతిభను చాటి చూపరులను ఆకట్టుకున్నారు. ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో ఆర్‌ఎస్‌లెవెన్స్ వర్సెస్ మనీ హైట్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌ఎస్ లెవెన్‌టీం మొదట బ్యాటింగ్ చేసి 12 ఓవర్లకు 116పరుగులు చేయగా రెండో బ్యాటింగ్ చేసిన మనీ హైట్స్ టీం పరుగుల సాధనలో ఓటమిపాలయ్యారు. ప్రీమియర్‌లీగ్‌లో మొదటిబహుమతి రూ.60వేలు ఆర్ ఎస్‌లెవెన్స్ కైవసం చేసుకోగా రెండవబహుమతి రూ.40వేలు నగదు ట్రోఫీని మనీ హైట్స్ టీం కైవసం చేసుకోగా మిద్దెరఘురాం ప్రదానం చేశారు.

# ఈనెల 4న నిర్వహించే వెన్నుపోటుదినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-ఆలూరు ఎంఎల్‌ఏ సోదరుడు బుసినెవెంకటేశ్వర్లు**



**ఆలూరు రూరల్, జూన్ 1, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా జూన్4న నిర్వహించే వెన్నుపోటు దినోత్సవాని న్ని విజయవంతం చేయాలని ఆలూరు ఎంఎల్‌ఏ విరూపాక్షి సోదరుడు బుసినెవెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు ఆలూరు నియోజకవర్గంలోని జెడ్‌పిటిసిలు ఎంపిపిలు, ఎంపిటిసిలు సర్పంచులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లా డుతూ నియోజకవర్గంలోని వైకాపా కార్యకం ్తలందరు వెన్నుపోటు దినోత్సవంలో పాలుపంచు కోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా సూపర్‌సిక్స్ హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. మూడురోజుల క్రితం జరిగిన మహానాడులో వారసులు ఎన్‌టిఆర్ కుటుంబాన్ని పట్టించుకోని వ్యక్తి రాష్ట్రాన్ని ఎలా కాపాడుతారని, ఆయనను ప్రజలు ఎలా నమ్ము తారని అన్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఏడాదికాలంలో ఉచితబస్సు , 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు రూ.1500, రైతుభరోసా, నిరుద్యోగభృతి ఇస్తామన్న హామీలు అమలు చేయలేదన్నారు. వాలంటీర్లకు రూ.10వేలు ఇచ్చి కొనసాగిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. అలాగే రేషన్ ఎండియు వాహనాలను తొలగిస్తూ ఏడాదిలోపు కొన్ని వేలమందిని రోడ్డుపాలు చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. తొందర పాటుతో ముందస్తు ఫలితాల కోసం ఉపాధ్యాయుల పై ఒత్తిడి తేవడంతో పదవతరగతిలో 60వేలమంది మంచిమార్కులు సాధించలేకపోయారని ఆరో పించారు. ప్రభుత్వ తొందరపాటుతో వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎస్‌సి ఆన్‌లైన్‌హాల్ టికెట్లు కూడ కొంతమందిని రీజియన్‌ల నుంచి ఇతర జిల్లాల పరీక్షాకేంద్రాలు వేయడంతో డిఎస్‌సి రాసే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. డిఎస్‌సి విధానంలో ఇతర జిల్లాలకు మార్చడం ఇదే మొదటిసారన్నారు. వీటన్నింటికి కారణం విద్యాశాఖమంత్రి నారాలోకేష్ తొందర పాటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇ కూటమిప్రభుత్వం ఎలాంటి హామీలు నెరవేర్చక పోవడంతో పాటు వైకాపా కార్యకర్తలు, మాజీ మంత్రులు, ఎంఎల్‌ఏలను అరెస్టు చేసి రెడ్‌బుక్‌పాలన కొనసాగించడం తప్ప ఒరిగిందేమి లేదన్నారు. రెడ్‌బుక్‌పాలన రాష్ట్రమంతటా తెలియా లంటే ఈనెల జూన్4న ఆలూరు నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ విరూపాక్షి ఆధ్వర్యం లో భారీఎత్తున బైకుర్యాలీ, నిరసన కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రమంతా తెలిసేలా చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల వైకాపా కన్వీనర్ కురువెళ్లి మల్లికార్జు న, కో కన్వీనర్ వీరేష్, మాజీ ఎంపిటిసి భాస్కర్, యువ నాయకులు రాజు, ఎస్‌కె.గిరి, కురువెళ్లిశివ, కోఆప్షన్ సభ్యులు భాష పాల్గొన్నారు.

# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపీడీఓ వరలక్ష్మి**




**హాలహర్వి, జూన్01, ప్రభాతవార్త;**
యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల్లో యోగా శిక్షణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక, శారీరక దృఢత్వం వస్తుందన్నారు. ప్రతిఒక్కరూ యోగా శిక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, మంజునాథ్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమఠం మేనేజర్‌గా ఎస్‌కె.శ్రీనివాస్‌రావు



**మంత్రాలయం, జూన్ 1, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం మేనేజర్‌గా ఎస్‌కె.శ్రీనివాస్‌రావు మరోమారు నియమితులయ్యారు. గతంలో మూడుసార్లు శ్రీమఠం మేనేజర్‌గా తమ విశిష్ట సేవలను అందజేశారు. అయితే పలు కారణాలతో తమ మేనేజర్ పదవికి రాజీనామా చేశారు. అయితే నాలుగవసారి శ్రీమఠానికి శ్రీనివాసరావు మేనేజర్‌గా శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు నియమించారు. శ్రీనివాసరావు మాత్రమే మేనేజర్ పదవికి న్యాయం చేస్తారనే నమ్మకంతో మేనేజర్‌గానియమించినట్లు ప్రజలు, భక్తులు చర్చించుకుంటున్నారు. శ్రీమఠం మేనేజర్‌గా నియమితులైన శ్రీనివాస్‌రావును ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మరో మేనేజర్ వెంకటేష్‌జోషిలు ప్రత్యేకంగా అభినందించారు. తమ విలువైన సేవలను శ్రీమఠానికి అందించాలని వారు శ్రీనివాస్‌రావును ఆకాక్షించారు.

# పవన్‌కుమార్ ఆధ్వర్యంలో రేషన్‌బియ్యం పంపిణీ



**మంత్రాలయం, జూన్ 1, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వగరూరు గ్రామంలో గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు లేట్ రామిరెడ్డితనయులు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రేషన్‌బియ్యం పంపిణీ చేశారు. టిడిపి ఇంఛార్ జ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు రేషన్‌బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం ఎండియు వాహనాలను రద్దుచేసి డీలర్ల ఇంటివద్దే రేషన్‌బియ్యం పంపిణీ చేయాలని ఆదేశాలు జా రీచేసింది. ఇందులో భాగంగానే ఈ రేషన్‌బియ్యం పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అందరూ వినియోగించుకోవాలని పవన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైన్స్ ప్రచార రథసారధకులు మౌనం వీడండి

**- విజ్ఞానుల మౌనం అజ్ఞానులకు ఆయుధంగా మారుతోంది**
**- మౌనం వీడండి....జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు బర్మా సురేష్‌కుమార్**




**కర్నూలు హాస్పిటల్, జూన్ 1, ప్రభాతవార్తః**
సైన్స్ ప్రచార రథసారధకులు మౌనం వీడాలని శాస్త్రీయ విజ్ఞానం కలిగి చదువుకున్న వారు సైతం మౌనంగా ఉండడంతో అజ్ఞానులకు ఆయుధంగా మారిందని ఇది సమాజానికి చేడు చేస్తుందని కావునా మౌనం వీడాలని జనవిజ్ఞాన వేదికరాష్ట్ర అద్యక్షులు బర్మ సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్‌లోని విబిఆర్ కాన్ఫరెన్స్‌హాల్‌లో వేదిక కార్యకర్తల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుతున్న విజ్ఞానవంతులు కూడ వాటా ్సప్ యూనివర్శిటి ద్వారా పుంకాలు పుంకాలుగా ప్రచారంలోకి వస్తున్న ఆ శా స్త్రీయ అంశాలను కనీసంగా వాస్తవమా కాదా అని ఫా ్యక్టు చెక్‌చేయకుండా నమ్ముతున్నారని అత్యధికులు మౌనంగా ఉన్నారని తద్వారా అవే వాస్తవ అంశాలుగా ప్రచారంలోకి వస్తున్నాయన్నారు. ఇది సమానికి ఏమాత్రం మంచిచేయదన్నారు. త్వరలో కడప జిల్లాలో జేవివి రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని నూతన కమిటీ ఎంపిక విధి విధానాలపై చర్చ జరిగిందని ప్రజా స్వామ్యవిధంగా ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. అన్ని జిల్లాల్లో జిల్లా మహాసభలను పూర్తిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్వరాజ్య లక్ష్మి కృష్ణాజీ, వ్యవస్థాపకులు డాక్టర్ బ్రహ్మారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ సభ్యులు సుజాత, మీనా, శ్రీరాములు, వీరేష్, చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి ధనుజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మణులకు చేస్తున్న విశిష్ట సేవలు అమోఘం



**కర్నూలు విద్య, జూన్ 1, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షులు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుడ్లదోణ వాసుదేవరావులు కర్నూలు పర్యటనలో అఖల భారత బ్రహ్మణ కరివేన నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి డా.వేణుగోపాల్ బ్రహ్మణులకు చేస్తున్న విశిష్ట సేవలు అమోఘమని రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు కొనియాడారు. ఈసందర్భంగా వెంకటరామరాజు ఆధ్వర్యంలో ఆయన హాస్పిటల్ నందు కలిసి సత్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నగరడోన సుధీర్, సంయుక్త కార్యదర్శి ఎం కె నాగరాజరావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణంలో అన్ని రకాల సరుకులు

**క్రిష్ణగిరి, జూన్1, ప్రభాతవార్త:**



మండల పరదిలోని ఆగవేలి గ్రామంలో రేషన్‌దుకాణంలో సరుకులను మండల టి.డి.పి నాయకులు పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆలంకొండ యస్.కె.నబిసాహెబ్, మండల టి.డి.పి అధ్యక్షులు కటారుకొండ మర్రిశ్రీరాములు, ప్రధాన కార్యదర్శి గురుస్వామి, మండల తెలుగుయువత అధ్యక్షులు బొంతిరాళ్ల రఫీ గ్రామ టి.డి.పి నాయకులతో కలిసి ఆదివార ం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్‌షాపులో బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను కూడ పంపిణీ చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక వ్యానుల ద్వార కాకుండా రేషన్‌షాపులో సరుకులు అందజేయడం ద్వార లబ్దిదారులు ఎప్పుడైన తెచ్చుకోవచ్చునన్నారు. నడవలేని ముసలి వారికి, వికలాంగులకు వ్యాన్ల ద్వార పంపిణీ చేస్తామన్నారు. ఈ విదానం వలన గ్రామాల్లో పనులకు వెళ్లిన వారు ఇంటి కి వచ్చిన తరువాత సరుకులు తెచ్చుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డీలరు రామాంజి నేయులు, మాజీ సర్పంచు వెంకటేశు, వడ్డే క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



**ఆళ్లగడ్డ, జూన్ 1, ప్రభాతవార్తః**



చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి. కాబట్టి మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దామని ఇన్‌విల్ సర్వీసు అర్గనైజేషన్ అధ్యక్షురాలు గాండ్ల ఉషారాణి తెలిపారు. ఆదివారం ఆళ్లగడ్డ ఆర్టీసి బస్టాండ్ అవరణలో ఇన్నర్‌వీల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించి 30 మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వృక్షోరక్షతి, రక్షితహా అన్నారు. ఆర్యులు చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయన్నారు. నేడు బస్టాండ్ అవరణలో మొక్కలు నాటుతున్నామంటే ప్రయాణికులకు స్వచ్ఛమైన గాలి సమకూరాలనే ఉద్దేశ్యంతో మొక్కలు నాటామన్నారు. ప్రతిఒక్కరు కనీసం నాలుగు మొక్కలు వాటిని పెంచి పోషిస్తే పర్యావరణానికి మనం సేవ చేసినట్లు అవుతుందన్నారు. అలాగే విద్యాలయాల్లో కానీ ఇంకా ఎక్కడైనా బాధ్యత తీసుకొని ఏవరైతే మొక్కలను ఎక్కువగా పెంచుతారో వారికి మా ఇన్నర్‌విల్ అర్గనైజేషన్ తరుపున బహుమతులను అందిస్తామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ ఎం వెంకటేశ్వర్లు, సిబ్బంది దానం, ఇన్నర్ విల్ సభ్యులు శ్రీదేవి, సుజాత, సరోజ విజయ తదితరులు పాల్గొన్నారు.

# యువజనవిభాగం సెక్రటరీగా బుసినెచంద్రశేఖర్



**ఆలూరు రూరల్, జూన్ 1, ప్రభాతవాం:**
వైకాపా రాష్ట్ర యువజనవిభాగం సెక్రటరీగా ఆలూరు ఎంఎల్‌ఏ విరూపాక్షి తనయుడు బుసినెచంద్రశేఖర్ నియమితులయ్యారు. వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు ఈ అవకాశం కల్పించిన ఆలూరు ఎంఎల్‌ఏ విరూపాక్షికి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం చంద్రశేఖర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్ర వైకాపా మాజీ ముఖ్యమంత్రి తనపై అపారనమ్మకముంచి రాష్ట్రకమిటిలో యువజనవిభాగం సెక్రటరీగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో నమ ్మకంగా ఈ పదవిని కట్టుబెట్టినందుకు ఎల్లవేళల పార్టీ అభివృది ్ధ కోసం కృషి చేస్తానన్నారు. ఈ అవకాశాని ్న సద్వినియోగం చేసుకుని పార్టీకి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు. యువజన విభాగం సెక్రటరీగా ఆయనకు పదవి కట్టబెట్టడంతో ఆలూరు బుసినెచంద్రశేఖర్ అభిమాని సోము, వైకాపా స్టూడెంట్ విభాగం అధ్యక్షులు రాజు, చంద్రశేఖర్ అభిమానులు ఆయనను సన్మానించారు.

# గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి

**వెలుగోడు, జూన్ 1, ప్రభాతవార్తః**
వెలుగోడు మండల బిజెపి మండల అధ్యక్షులు పోతుల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గోవుల అక్రమ రవాణాను అరికట్టాలంటూ ఎస్‌ఐ సురేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీదు పండుగను పురస్కరించుకొని మండలంలో గోవధ గోవులను అక్రమ రవాణా నుండి రక్షించాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందన్నారు. అలాగే బక్రీద్‌పండుగ వరకు గోవులను అమ్మడం, కొనడం జరగకుండా అవుల మందు యజమానులకు అధికారులు హెచ్చరించాలన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో గోవధ నిషేధం, పశుసంరక్షణ చట్టం 1977 నేరం కిందకు వస్తుందన్నారు. గోవులను రవాణా చేసే వాహనాలను అడ్డుకుని గోవులను గోశాలకు తరలించి అక్రమ రవాణా చేస్తున్నవారిమీద, అమ్మినవారి మీద, కొన్నవారి మీద కేసు నమోదుచేయాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి మహేష్, బిజెపి జిల్లా కార్యదర్శి ప్రతాప్ ఆచారి, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి నూలు నాగేశ్వర్‌రావు, తిరుపాల్ నాయక్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విడతల వారిగా అన్ని హామిలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**కర్నూలు అర్బన్, జూన్ 1, ప్రభాతవార్తః**
ప్రజల వద్దకు పాలనలో భాగంగా రేషన్ దుకాణాల్లో నిత్యావసర వస్తువుల సరుకులను అందించే ప్రక్రియను కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని టిడిపి క్లస్టర్ -6 ఇంచార్జీ వై రామేశ్వర్‌రెడ్డి అన్నారు. నగరంలోని 38, 39, 40 వార్డుల పరిధిలో రేషన్ పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాగేంద్ర మనోహార్ ఈకార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. పేదలు, సామాన్య ప్రజలు నిత్యావసర సరులకు తీసుకొని ఆనందం వ్యక్తం చేస్తున్నారని గత ప్రభుత్వంలో నరకయాతను అనుభవించారని తెలిపారు. జూన్ 1 నుండి 15వ తేది వరకు నిత్యావసర సరుకులు దుఖాణాల్లో అందిస్తారని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి తీసుకురాబోతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి, ఎం సుంకులమ్మ, జలాల్, మాధవ, తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం



**కోవెలకుంట్ల, జూన్ 1, ప్రభాతవార్త:**
ఎన్నికల సమయంలో నిత్యావసర డీలర్లకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారని మాజీ మండలాద్యక్షలు బివిప్రసాదరెడ్డి మాజీ మార్కెట్ యాడు ఛైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదరి ్శ గడ్డంరామకృష్ణారెడ్డి, పట్టణ తెలుగు దేశం నాయకులు పెనుగొండ రాజశేఖరు, కరిమద్దెల మురళీలు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డీలర్లకు పూర్వవైభవము కల్పిస్తు నిత్యావసర సరుకుల పంపిణీ బాద్యతలు తిరిగి డీలర్లకు ప్రభుత్వం అప్పగించింది. దీనితో డీలర్లు అందరు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దన్యవాదాలు చెప్పారు. అందులో బాగంగా అదివారము సరుకులపంపిణీకీ స్వీకారము చుట్టారు. వాటిని కోవెలకుంట్ల పట్టణంలో తెలుగు దేశం నాయకలు బివిప్రసాదరెడ్డి గడ్డంరామకృష్ణారెడ్డి పెనుగొండ రాజశేఖరు, కరిమద్దెల మురళీ, గడ్డంనాగేశ్వరరెడ్డి లాంచనంగా ప్రారంబించారు. ఈకార్యక్రమంలో డీలర్లు పుల్లారెడ్డి విశ్వనాదు, వెంకటయ్య, సుదాకరు, యత్తపు సుదాకరరెడ్డి, సుబ్రమణ్యము, రాజు, గడ్డంఅమరనాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌకదుకాణాల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ

**- ఇన్‌చార్జి తహసీల్దార్ లక్ష్మీ**



**హాలహర్వి, జూన్01, ప్రభాతవార్త;**
రేషన్‌కార్డుదారులకు చౌక దుకాణాల నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఇన్‌చార్జి తహసీల్దార్ లక్ష్మీ తెలిపారు. ఆదివారం మండలకేంద్రమైన హాలహర్వి, గూళ్యం గ్రామాల్లో రేషన్ షాపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్డుదారులు రేషన్ బియ్యం చౌకదుకాణాల నుంచి తెచ్చుకోవాలన్నారు. చౌక దుకాణాల డీలర్లు కార్డుదారులతో తప్పనిసరిగా బయోమెట్రిక్ వేలిముద్రలు వేయించుకోవాలని ఆదేశించారు. 60 సంవత్సరాలు వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, ఆర్ఐ మహేష్, వీఆర్వోలు రాఘవేంద్రస్వామి, లింగన్న పాల్గొన్నారు.

# వెన్ను పోటు రాజకీయాలకు.. వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**- 4న గూడూరులో జరిగే వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేద్దాం రండి**
**- వైకాపా సమన్వయకర్త కోట్ల హర్ష పిలుపు**





**కోడుమూరు, జూన్ 1, ప్రభాతవార్త ః** భారత రాజ్యాంగ శాసనాలను గాలికొదిలిన కూటమి ప్రభుత్వం ప్రజా పాలనను మర్చి వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడే ఆ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్య మిద్దామని కోడుమూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 4వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్ను పోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు కోడుమూరులో వైసీపీ శ్రేణుల సమక్షంలో 4వ తేదిన గూడూరులో తలపెట్టిన వెన్నుపోటు దినం పోస్టర్ల ఆవిష్కరణను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి నియోజక వర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండలాల నుంచి వైసీపీ శ్రేణులు భారీగా తరలొచ్చారు. అనంతరం జరిగిన సమావేశానికి మండల వైకాపా కన్వీనర్ బోయ రమేష్‌నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోట్ల హర్ష మాట్లాడారు. గత నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయమంతా రాజకీయంలో నిలదొక్కుకునేందుకు వెన్ను పోటు రాజకీయాలకు పాల్పడుతూ పార్టీ పాలన సాగిస్తున్నారన్న విషయం రాష్ట్ర ప్రజలకంతా తెలుసన్నారు. ఇలాంటి రాజకీ యాలకు పాల్పడ్డారనడానికి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు హయంలో వెన్నుపోటు పొడిచి అధికారంను చేజిక్కుంచుకున్న విషయంను గుర్తించుకోవాలన్నారు. ఇదే సంప్రాదాయాన్ని ప్రస్తుత రాజకీయాలల్లో వినియోగిస్తున్నారని, ఇలాంటి కుటిల రాజకీయ ఎత్తులతోనే మరో సారి అధికారంలోకి వచ్చారన్నారు. అందుకే వెన్నుపోటు రాజికీయాలను నిరసిస్తూ తాము ప్రతి ఏటా జూన్ 4న వెన్నుపోటు దినంగా తమ నేత ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. అనేక రకాలుగా కుటిల రాజకీయాలకు తెరలేపి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలుపర్చేందుకు పాలన సాగించాలన్నారు. కూటమి పాలనొచ్చి ఏడాది కాలంలోనే లక్షకోట్లు అప్పులు తెచ్చారని, ఆ అప్పుల సోమ్ముతో రాష్ట్రంలో ఒకే ప్రాంతమైన అమరావతికే ఖర్చు చేస్తూ మిగతా ప్రాంతాలను అందకారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలకు 140 రకాల హామిలను ఇచ్చిన వాటిని గాలికొదిలేశారని, వీటిలో ప్రధానంగా రైతు భరోసా, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 15 వందల రూపాయలు ఇస్తామన్న హామి ఎమైందని ప్రశ్నించారు. అదే విధంగా 50 ఏళ్లు నిండిన వారికి స్తానన్న ఫించన్లు, ఉచిత బస్సు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇదే గత వైకాపా ప్రభుత్వ పాలనల్లో ప్రతి నెల ప్రజలకు సంక్షేమ పథకాల అమలుపై బటన్ నొక్కడం ఉండేదని గుర్తు చేశారు. సూపర్ సిక్ ్స పథకాలు రాష్ట్రంలో అట్టర్ ప్లాప్ అయ్యిం దని, వీటిపై ప్రజల నుంచి రోజురోజుకి వ్యతిరేకత పెరగడంతో బాబు తనయుడు రెడ్ బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో భయభ్రాంతులకు గురి చేసే రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి వాటితో తమ పార్టీ నేతలెవ్వరినీ బెదిరించలేరన్నారు. వచ్చేది వైకాపా పాలన రావడం ఖాయమన్నారు. మళ్లీ రాష్ట్రంలో ప్రజలకు మంచి పాలన అందించడమే వైకాపా ధ్యేయమని ధీమావ్యక్తం చేశారు. ఇక నుంచి ప్రజా సంక్షేమాన్ని మర్చిన కూటమి పాలనపై దశల వారిగా వైకాపా ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్దం అవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్, స్థానిక నాయకులు రఘునాథ్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, క్రిష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, ధర్మారెడ్డి, లాయర్ ప్రభాకర్, లింగమూర్తి, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయంలో విచ్చలవిడిగా రేషన్ దోపిడీ..!

**: పేదల బియ్యాన్ని వైసిపి నాయకులు పక్కదారి పట్టించారు**
**: రేషన్ షాపుల ద్వారా ప్రతి ఒక్కరికి సరుకులు అందిస్తాం**
**: టిడిపి ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి**



**పెద్దకడబూరు జూన్ 1 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయంలో రాష్ట్రంలో విచ్చలవిడిగా రేషన్ దోపిడీ జరిగిందని పేదల కడుపు కొట్టి రేషన్ బియ్యాన్ని వైసిపి నాయకులు పక్కదారి పట్టించి అమ్ముకునేవారని అక్రమాలకు అవకాశం లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేషన్ వాహనాలను రద్దుచేసి రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు ప్రతినెల బియ్యంతో పాటు ఇతర సరుకులు అందించేందుకు మళ్లీ రేషన్ షాపులను ప్రారంభించడం జరిగిందని టిడిపి ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి పెద్దకడూరు మండల నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లో బస్టాండ్ సమీపంలో కొత్త రేషన్ షాపును వారు ప్రారంభించారు స్వయంగా కార్డుదారులకు బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రంలో 1600 కోట్లు రేషన్ దోపిడీ జరిగిందని విమర్శించారు తమ ప్రభుత్వ హాయంలో రేషన్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి అవినీతికి అవకాశం లేకుండా బియ్యాన్ని పేదలకు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు ఇకనుండి రోడ్లపై నిలబడి బియ్యం తెచ్చుకునే పరిస్థితి ఉండదని మీ కాలనీలోని రేషన్ షాపుల ద్వారా సరుకులు తెచ్చుకోవచ్చున్నారు ప్రతి నెల ఒకటో తేదీ నుండి పదవ తేదీ వరకు ఉదయం సాయంత్రం రేషన్ షాపులో తెరిచే ఉంటాయని ప్రజలకు ఎప్పుడు వీలైతే అప్పుడు రేషన్ సరుకులు తెచ్చుకోవచ్చు అన్నారు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సరుకులు తప్పనిసరిగా అందాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గీతా ప్రియదర్శిని ఆర్ ఐ జెర్మియా కూటమి నాయకులు నాగమ్మ గారి హనుమంత రెడ్డి మీసేవ ఆంజనేయులు మల్లికార్జున లక్ష్మన్న విష్ణువర్ధన్ రెడ్డి గణేష్ వీరేష్ గౌడ్ అంజి పురుషోత్తం గౌడ్ నరసింహులు రామాంజనేయులు దేవప్ప ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు అలాగే మండలంలో కంబదహాల్ నౌలేకల్ తదితర గ్రామాల్లో రేషన్ షాపులను ప్రారంభించి బియ్యాన్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంబదల్ హాల్ మురళి కృష్ణ మల్లకల్ నౌలేకల్ నరసింహులు మానప్ప నాగేష్ రాజు తదితరులు పాల్గొన్నారు



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా పిర్యాదుల పరిస్కారవేదిక

**నంద్యాల, జూన్ 1, ప్రభాతవార్తప్రతినిధి**

ఈ నెల 2వ తేదిన నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్‌లో ఉదయం 9.30నిమిషాలకుప్రజా పిర్యాదుల పరిస్కార వేదిక కార్యక్రమము పిజిఅర్‌యస్‌లో నిర్వహించడము జరుగుతుందని కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించి వాటికి పరిస్కారము చూపిస్తామని చెప్పారు. అర్జిదారులు తమ సమస్యలు పరిసా ౖరము కాకున్న పరిస్కారం ఏదశలో ఉందో సమాచారము తెలుసు కోవడము కోసం టోల్ ఫ్రీ నెంబరు 1100కాల్ సెంటరును సంప్రదించి తెలుసుకోవచ్చుఅన్నారు. అలాగే అర్జిదారులు దరఖాస్తు ప్రస్తుత సమాచారాన్నివైబ్సైట్‌లో తెలుసు కోవడముతో పాటు తమ అర్జిలను కూడా నమోదుచేసుకోవచ్చు న్నారు. అర్జిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని కలెక్టరు కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో, అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిస్కార వేదిక పబ్లిక గ్రివెన్సు రెడ్రెన్సల్ సిస్టం) కార్యక్రమము జరుగుతుందని ఉదయం 9.30నిమిషాలకు అదికారులందరు హాజరు కావాలని కలెక్టరు అదేశాలు జారీ చేశారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్01, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడం తెదేపా నైజం

**- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**
**- జూన్4న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ విడుదల..**
**వెల్దుర్తి, జూన్1, ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ప్రజలకు మోసపూరిత హమీలు ఇచ్చి మభ్యపెట్టడం తెదేపా నైజం అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. ఆమె తన స్వగృహంలో ఆదివారం రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులతో కలిసి జూన్4న పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హమీలను అమలు చేయకపోవడం రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారన్నారు. రాష్ట్ర వైకాపా అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న) ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, వెల్దుర్తి మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, పత్తికొండ నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతవాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలి

**- సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**- రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్**
**రుద్రవరం, జూన్ 1, ప్రభాతవార్త**



బక్రీద్ పండుగను ముస్లింలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్ సూచించారు. ఆదివారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఆయన శాంతికమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరు కలిసికట్టుగా పండుగలు జరుపుకొని గతంలో లాగే మతసామరస్యాన్ని చాటాలని ఎస్ఐ కోరారు. అనంతరం సైబర్‌నేరాలపై ఎస్ఐ అవగాహన కల్పిస్తూ మోసపూరిత కాల్స్‌ద్వారా ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకునే ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కొందరు ముంబై పోలీసులుగా నటిస్తూ ఫోన్ చేస్తూ, మీరు డ్రగ్స్ కేసులో ఉన్నారని చెబుతున్నారన్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మిమ్మల్ని భయపెట్టి స్కైప్ వంటి యాప్‌ల ద్వారా సంప్రదించమని మోసాలకు పాల్పడుతున్నారన్నారు. కుటుంబానికి ఇబ్బంది వస్తుందని బెదిరించి ఒంటరిగా చేసి డబ్బులు లాక్కుంటారన్నారు. పేక్ కాల్స్‌కు బలికాకుండ అసలైన పోలీసులు ఎప్పుడు స్కైప్ కాల్ ద్వారా బెదిరింపుల ద్వారా సంప్రదించరన్నారు. ఎవరైనా మిమ్మల్ని వేధిస్తే వెంటనే పోలీస్‌స్టేషన్, సైబర్‌క్రైమ్‌శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు. వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఎవరికి వెల్లడించవద్దన్నారు. డిజిటల్ మోసాలనుంచి ఎవరికి వారు రక్షించుకోవాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబరు 1930కి సంప్రదించాలని ఎస్ఐ వరప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు రాంభూపాల్‌రెడ్డి, బాలన్న, పోలీసుసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతమైన.. వాతావరణంలో జరుపుకోండి

**: ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజి నాయక్**
**మైనార్టీలకు హిందువులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు**



**ఆత్మకూరు జూన్ 1 ప్రభాతవార్త** బక్రీద్ పండుగను అన్ని కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామంజి నాయక్ అర్బన్ సిఐ రాము ఎస్సై వెంకటనారాయణ రెడ్డి లు తెలిపారు ఆదివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మైనార్టీ హిందువుల అవగాహన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన బక్రీద్ పండుగను పురస్కరించుకునే మైనార్టీ సోదరులు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేశారు ప్రతి ఒక్కరూ అన్నా తమ్ముళ్ల లాగా కలిసిమెలిసి ఉండి సంప్రదాయ పండుగలను జరుపుకోవాలని వివరించారు శాంతి భద్రతలకు విఘాతం కల్పించకుండా బక్రీద్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో పురస్కరించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు హిందువులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## క్రిష్ణగిరి మండల వైసీపీ పార్టి నూతన కమిటీ ఎన్నిక

**క్రిష్ణగిరి, జూన్1, ప్రభాతవార్త**

క్రిష్ణగిరి మండలంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టి నూతన కమిటీని మాజీ యం.ఎల్.ఏ కంగాటి శ్రీదేవమ్మ, ప్రదాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, క్రిష్ణగిరి మండల యం.పి.పి వెంకటరామిరెడ్డి సమక్షంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. వైసీపీ మండల ఉపాధ్యాక్షులు గా రామకృష్ణాపురం సుభాష్, చుంచుఎర్రగుడి జనార్దన్, ట్రెజరర్‌గా టి.గోకులపాడు నీలకంత తిమ్మరాజు, మండల సెక్రటరీగా ఎరుకలచెర్వు జీన నాగరాజు, తొగర్చెడు రామచంద్రుడు చిట్యాల బాలఈశ్వరయ్య, మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా టి.గోకులపాడు ప్రభాకర్‌రెడ్డి, పింజరి చిన్నఆలీ సాహెబ్, సంగాల మాదిగ ఇమ్మానియేల్, పెద్దోడ్డి సురేశులను ఎంపిక చే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి పదవులు ఇచ్చినందుకు మాజీ యం.ఎల్.ఏకు కృతజ్జతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టి అభివృద్దికి కృషి చేస్తామన్నారు. అధికారపార్టి చేస్తున్న అక్రమాలపై ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తామన్నారు.



## కరాటే తో ఆత్మరక్షణ : బీసీ రాజారెడ్డి

**: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరం**
**: ప్రభుత్వాలు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి..**
**: జెన్ స్పోర్ట్స్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం**
**: ముఖ్యఅతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి**

**బనగానపల్లె రూరల్ జూన్ 1, ప్రభాతవార్త:** విద్యార్థిని , విద్యార్థులు కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు శారీరక , మానసిక దృఢత్వం లభిస్తుందని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికం అడ్వైజరి మెంబర్, అరుణ భారతి సాహితి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బీసీ రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలోని ఇండోర్ స్టేడియం నందు జెన్ స్పోర్ట్స్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరాటే విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండే పిల్లలు క్రీడల్లో చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడల వల్ల పిల్లలు ఒత్తిడిని జయించడంతోపాటు మానసిక ఉల్లాసం , శారీరక దృఢత్వం పెంపొందుతాయన్నారు. పిల్లలపై తల్లిదండ్రుల అభిప్రాయాలను రుద్దకుండా వారి అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రస్తుతం చాలామందిలో క్రీడల పట్ల ఆసక్తి సన్నగిల్లుతుండడం విచారకరమన్నారు. టెక్నాలజీ పెరిగే కొద్దీ పెద్దలు, పిల్లలు అందరూ సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని చెప్పారు. ముఖ్యంగా శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఎక్కువమంది రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రతిరోజు వ్యాయామం క్రమం తప్పకుండా అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని , ఆరోగ్యం పట్ల అందరూ శ్రద్ధ వహించాలన్నారు. నెహ్రూ హైస్కూల్ నందు క్రీడలతో పాటు సాహితి , సాంస్కృతిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుండటం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు విద్య ఒక్కటే ముఖ్యం కాదని, లోకజ్ఞానం కూడా ఎంతో అవసరం అన్నారు. అలాగే లోకజ్ఞానం లేని విద్య వ్యర్థం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు కోలా ప్రతాప్ , నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ కోడూరు రవితేజారెడ్డి , ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, కొలిమిగుండ్ల మండల ఇంజనీర్ అన్వర్ హుస్సేన్ , కరాటే కరాటే అసోషియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ , ప్రధాన కార్యదర్శి సూర్యవంశీ పాల్గొన్నారు.



## మోటర్‌బైక్‌ను ఢీకొన్న లారీ ఒకరు మృతి

**-మరొకరికి తీవ్ర రక్తగాయాలు..**
**108 అంబులెన్స్‌లో కర్నూలుకు తరలింపు...**



**వెల్దుర్తి, జూన్1, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణ సమీపంలోని 44వ జాతీయరహదారిపై చెరుకులపాడు క్రాస్‌రోడ్డు వద్ద ఆదివారం మోటర్‌బైక్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో రైతు సురేష్(35) తీవ్రరక్తగాయాలపాలై అక్కడికక్కడే మరణించాడు. వివరాలలోకి వెళితే క్రిష్ణగిరి మండలం ఎరుకలచెరువుకు చెందిన రైతు సురేష్, బాలు తమ స్వగ్రామానికి వెళ్లేందుకు మోటర్‌బైక్‌ను తిప్పుతుండగా డోన్ వైపు నుంచి కర్నూలు వైపుకు వెళ్తున్న కంటైనర్ లారీ ఢీకొట్టడంతో సురేష్ ఎగిరిపడి అక్కడికక్కడే మరణించాడు. అదే బైక్‌పై ఉన్న బాలుకు రక్తగాయాలపాలు కాగా అతన్ని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య లక్ష్మీదేవి ఈ సంఘటనతో తీవ్ర ఆవేదనకు లోనయ్యింది. ఈ ప్రమాదంపై వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## చికత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి

**బనగానపల్లె, జూన్ 1, ప్రభాతవార్తః**

మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పలుకూరు గ్రామానికి చెందిన అబ్దుల్ గనీ (43) అనే వ్యక్తి సౌభాగ ్యపేడ పౌడర్‌ను నీటిలో కలుపుకొని తాగి ఆత్మహత్యయత్నానికిపాల్పడ్డారని నందివర్గం ఎస్ఐ బిటి వెంకటసుబ్బయ్య ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పలుకూరు గ్రామానికి చెందిన అబ్దుల్ గనీ మద్యానికి బానిస అయి మానుకోలేక ఎటువంటి పనిచేయకుండా అనారోగ్యపాలవుతుండడంతో ఇదేవిషయంలో కుటుంబ సభ్యులు మందలించగా జీవితంపై విరక్తిచెంది ఆదివారం సౌభాగ్యపొడర్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారని గమనించిన కుటుంబ సభ్యులు చికిత్సకొరకు నంద్యాల ఆసుపత్రి నందు చేర్పించగా అక్కడ చికిత్సపొందుతు కోలుకోలేక మృతిచెందినట్లు తెలిపారు. ఈమేరకు మృతుడి కుమారుడు షేక్ అలి మౌలాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చౌకదుకాణాల ద్వార రేషన్‌పంపిణీ శుభపరిణామం

**వెల్దుర్తి, జూన్1, ప్రభాతవార్త**

చౌకదుకాణాల ద్వార కార్డుదారులకు రేషన్‌పంపిణీ శుభపరిణామం అని జిల్లా, మండల తెదేపా నాయకులు అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని సిహెచ్‌సి ఎదురుగా ఉన్న రేషన్‌దుకాణాన్ని జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి మండల తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, ఆర్ఐ మంజులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. కార్డుదారులకు బియ్యంను వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ఇష్టం వచ్చినప్పుడు ట్రక్కు వచ్చి సరుకులు ఇచ్చే ్వారన్నారు. ఈ రేషన్‌షాపులలో అలా కాకుండా ఖచ్చితంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు కార్డుదారులకు నిత్యావసరవస్తువులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రగౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**- స్వర్గీయ ఎన్టీఆర్, సిఎం చిత్రపటాలకు పాలాబిషేకం..**

మండలంలోని గుంటుపల్లి గ్రామంలో రేషన్‌దుకాణాన్ని గ్రామ తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ముందుగా నాయకులు ఈదుల వెంకటరాముడు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కేకను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శేషిరెడ్డి, దానమాణిక్యం, శేసన్న, సలేంద్రక్రిష్ణ, రాంపులయ్య, రామాంజనేయులు రాజశేఖర్, గొల్లశేఖర్, గొల్లమహేష్ తదితరులు పాల్గొన్నారు.

